రేవంత్ పాలన మాకొద్దు!

- ముక్త కంఠంతో చెప్పున్న తెలంగాణ
- అన్ని సర్వేల్లోనూ జనం చెప్తున్నది ఇదే
- కాంగ్రెస్ ఏడాది పాలనపై హెచ్ఎంటీవీ, వోటా, కేకే, చాణిక్య స్టాటిస్టిక్స్ సర్వే
- రేవంత్ పాలనకు 25 మార్కులు
- సీఎంకు వ్యతిరేకంగా 59%మంది
- 6 గ్యారెంటీలపై 82% మంది అసంతృప్తి
- ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనూ ఇదే తీరు
- 'నమస్తే తెలంగాణ' చేతికి సర్వే వివరాలు

హైదరాబాద్, డిసెంబర్17(నమస్తే తెలంగాణ): రేవంత్‌రెడ్డి మాటకారే కానీ పనిమంతుడు కాదని, తెలంగాణ గురించి తెలిసిన ఏకైక నేత కేసీఆర్ ఒక్కరే నని తెలంగాణ ప్రజలు కుండబద్దలు కొట్టారు. జోగులాంబ దేవాలయం అలంపూర్ నియోజకవర్గం నుంచి మొదలుకొని భద్రాద్రి రామయ్య భద్రాచలం నియోజకవర్గం వరకు ప్రజలు ఒకే తీరు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలోనే సుఖ సంతోషాలతో ఉన్నామని, రేవంత్‌రెడ్డి పాలన తమకొద్దని ముక్తకంఠంతో చెప్పున్నారు. రేవంత్ పాలనతో సరిపోల్చినప్పుడు కేసీఆర్ పాలన 100 శాతం అద్భుతమని ప్రజలు తమ మనోగతాన్ని బయటపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన పూర్తయిన నేపథ్యంలో హెచ్ఎంటీవీ, వోటా, కేకే, చాణక్య స్టాటిస్టిక్స్ తదితర సర్వే సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా సర్వేలు చేశాయి. ప్రజానాడిని పట్టుకునే ప్రయత్నం చేశాయి. ఈ సర్వేలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినవి, చెప్పనివి కూడా చేశారని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీల మీద 82 శాతం మంది ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సర్వేల్లో తేలింది. రానున్న సంస్థాగత ఎన్నికల్లో కేసీఆర్ బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేస్తామని మెజారిటీ ఓటర్లు చెప్పుకొచ్చారు.

వోటా సర్వేలో కేసీఆర్ టాప్

ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించినదేమిటి? చేయలేకపోయినదేమిటి? ముఖ్యమంత్రి పని తీరు ఎలా ఉన్నది? వంటి పలు అంశాలపై వాయిస్ ఆఫ్ తెలంగాణ అండ్ ఆంధ్రా (వోటా) సంస్థ 2024 నవంబర్ 25 నుంచి డిసెంబర్ 4 వరకు తెలంగాణ వ్యాప్తంగా సర్వే చేసింది. సింపుల్ రాండమ్ విధానంలో చేసిన ఈ సర్వే కోసం 1677 శాంపిల్స్ సేకరించినట్టు వోటా సీఈవో కంబాలపల్లి కృష్ణ మీడియాకు తెలిపారు. వీరిలో 57% మంది పురుషులు, 43% శాతం మహిళలు ఉన్నారు. పని ఆధారంగా నిరుద్యోగులు, రైతులు, కూలీలు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, గృహిణులు, కార్మికులు, పెన్షనర్లు, చిరు వ్యాపారుల అభిప్రాయం సైతం సర్వే సంస్థ సేకరించినట్టు చెప్పారు. 18 ఏళ్ల నుంచి 65 ఏండ్లు, ఆ పైన వారి వరకు సర్వేలో పాల్గొన్నారు. ఇద్దరు సీఎంల పరిపాలనలో ఎవరి పాలన బాగుందన్న ప్రశ్నకు కేసీఆర్ పాలన బాగుందని 44 శాతం మంది ప్రజలు తేల్చి చెప్పారు. రేవంత్‌రెడ్డి పాలన బాగుందని 30% మంది చెప్పినట్టు సర్వే నివేదించింది. సీఎంగా రేవంత్‌రెడ్డికి ఎన్ని మార్కులు వేస్తారన్న ప్రశ్నకు ఒక్కరంటే ఒక్కరు కూడా వందకు వంద మార్కులు వేస్తామని చెప్పలేదని, 59 శాతం మంది ఆయనకు 25 మార్కులు వేసి ఫెయిల్ చేసినట్టు వోటా సర్వే పేర్కొన్నది. 200 యూనిట్లలోపు వారందరికీ జీరో కరెంటు బిల్లు అమలు అవుతున్నదా? అన్న ప్రశ్నకు 50 శాతం మంది కొందరికే అమలు అవుతున్నని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ఓటు ఎవరికి? అన్న ప్రశ్నకు బీఆర్ఎస్‌కు ఓటేస్తామని 39% మంది చెప్పగా, కాంగ్రెస్‌కే అని 30% మంది, ఎన్డీఏ కూటమికి వేస్తామని 19 శాతం మంది, ఇతరులకు వేస్తామని 7% మంది చెప్పినట్టు సర్వే ఫలితాల్లో వెల్లడించారు.

జగిత్యాలలో 82 శాతం మంది అసంతృప్తి

రేవంత్ ఏడాది పాలన ప్రోగ్రెస్ రిపోర్టు పేరుతో ఒక ప్రముఖ మీడియా హౌస్ తెలంగాణలో పది ఉమ్మడి జిల్లాలో సర్వే చేసింది. ఆయా జిల్లాలోని భౌగోళిక స్వరూపం, రాజకీయ స్వభావం ఆధారంగా చేసుకొని ప్రతి జిల్లా నుంచి రెండు మూడు నియోజకవర్గాలను శాంపిల్‌గా తీసుకొని సర్వే నిర్వహించారు. వీటిలో ఎస్సీ, ఎస్టీ, ప్రతిపక్ష, అధికార పక్ష నియోజకవర్గాలు ఉండేలా జాగ్రత్త పడ్డారు. 64,894 మంది నుంచి అభిప్రాయం సేకరించి వాటిని విశ్లేషించి ఫలితాలను ప్రకటించారు. మొత్తం 15 నియోజకవర్గాల్లో సర్వే నిర్వహించగా అన్నింటిలోనూ రేవంత్‌రెడ్డి పాలన బాగా లేదని మెజార్టీ ప్రజలు తేల్చి చెప్పారు. ఈ సర్వే ఫలితాల ప్రకారం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో 57.13 శాతం మంది ప్రజలు ఆయన పాలన బాగా లేదని పెదవి విరిచారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల నియోజకవర్గంలో అత్యధిక మంది ప్రజలు రేవంత్‌రెడ్డి పనితీరు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 81.54 శాతం మంది ప్రజలు రేవంత్ పాలన బాగా లేదని తేల్చి చెప్పారు. 64,894 మందిలో కేవలం 23,594 మంది మాత్రమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గద్వాల, ఖైరతాబాద్ నియోజకవర్గాల్లోనూ ఇదే తరహా అసంతృప్తి కనిపించింది. ఖైరతాబాద్ నియోజకవర్గంలో 77.33 శాతం మంది, గద్వాలలో 77.38 శాతం రేవంత్ పాలన అస్సలు బాగా లేదని చెప్పారు.

చేవెళ్ల నియోజకవర్గంలో సర్వే నివేదిక

ప్రభుత్వం, సంక్షేమ పథకాల పట్ల అసంతృప్తి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనపై చాణక్య స్ట్రాటజీస్ సర్వే నిర్వహించినట్టు ఓ యూట్యూబర్ పేర్కొన్నారు. సర్వే వివరాలను వారు ప్రకటించారు. నాలుగు ప్రధానమైన ప్రశ్నలతో ప్రజల్లోకి వెళ్లి సమాచారం సేకరించినట్టు తెలిపారు. ఈ సర్వే ప్రకారం ప్రభుత్వం పట్ల, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసినట్టు తేలింది. రేవంత్ పాలన ఎలా ఉందని అడిగిన ప్రశ్నకు 55 శాతం మంది ప్రజలు బాగాలేదని స్పష్టం చేసినట్టు సర్వేలో నివేదించారు. సంక్షేమ పథకాల అమలు ఎలా ఉందన్న ప్రశ్నకు 65 శాతం మంది ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిపారు. హైడ్రా కూల్చివేతల ప్రభావం కాంగ్రెస్ పార్టీ మీద తీవ్రంగా ఉందని, రియల్ ఎస్టేట్ పూర్తిగా స్తంభించిపోవడం, ఈ రంగం మీద ఆధారపడ్డ కొన్ని వర్గాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, దీని ప్రభావం రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పడుతుందని ప్రజలు వెల్లడించినట్టు పేర్కొన్నారు. కేకే సర్వే అండ్ స్ట్రాటజీస్ సంస్థ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన మీద సర్వే నిర్వహించినట్టు ఆ సంస్థ సీఈవో కిరణ్ మీడియాకు చెప్పారు. ఇప్పటి వరకు ఎలాంటి సర్వే ఫలితాలను ప్రకటించలేదు. కానీ ఓ మీడియా హౌస్‌తో మాట్లాడుతూ రేవంత్ పాలనపై డేంజర్ బెల్స్ మోగుతున్నట్టు చెప్పారు.

పదికి 10 బీఆర్ఎస్‌కే

బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి, గోడ దూకిన 10 మంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్గత సర్వే నిర్వహించినట్టు తెలిసింది. నవంబర్ 10 నుంచి 15వ తేదీ వరకు గద్వాల, భద్రాచలం, స్టేషన్‌ఘన్‌పూర్, జగిత్యాల, బాన్సువాడ, చేవెళ్ల, పటాన్‌చెరు, శేరిలింగంపల్లి, ఖైరతాబాద్, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో రహస్యంగా తిరిగి ప్రజాభిప్రాయం సేకరించినట్టు తెలిసింది. ఒక్కొక్క నియోజకవర్గంలో ఎన్నెన్ని శాంపిల్స్ సేకరించారనే వివరాలు తెలియలేదు. అయితే, రైతులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధుల నుంచి వివరాలను సేకరించినట్టు తెలిసింది. ఉప ఎన్నికలు వస్తే ఎవరికి ఓటేస్తారు? అనే ప్రధాన ప్రశ్న ఆధారంగా సర్వే జరిగినట్టు తెలిసింది. 10కి పది నియోజవర్గాల్లో కేసీఆర్‌కే పట్టం కడతామని ప్రజలు తేల్చి చెప్పినట్టు సర్వే రిపోర్టులను బట్టి తెలిసింది. ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ ప్రజల పక్షాన అత్యంత సమర్థంగా పనిచేస్తున్నదని, తాజా పరిణామాల నేపథ్యంలో ప్రజలకు కేసీఆర్ మాత్రమే ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నారని, ఓడిపోయిన తరువాత కేసీఆర్ అత్యంత బలంగా మారారని సర్వే నిర్వాహకులు పాలకులకు నివేదించినట్టు సమాచారం.

బాలింతల కడుపు కొడుతున్న సర్కార్

- అంగన్‌వాడీ కేంద్రాల్లో పాలకు కరువు
- డిమాండ్‌కు తగ్గట్టు సరఫరా కాని వైనం
- ఈ నెల ఇప్పటికి కేవలం 15% సప్లయ్
- గర్భిణులు, బాలింతలకు తప్పని తిప్పలు

హైదరాబాద్, డిసెంబర్17 (నమస్తే తెలంగాణ) : గర్భిణులు, బాలింతల ఆరోగ్యం కోసం కనీసం పాలను కూడా సరిగా అందించకుండా కాంగ్రెస్ సర్కార్ వారి కడుపుకొడుతున్నది. రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పాల కొరత పట్టి పీడిస్తున్నా పట్టనట్టు వ్యవహరిస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా అనేక కేంద్రాల్లో ఈ సమస్య ఉన్నా కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదు. ఆయా కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులకు రోజు వారీగా అందించే పాలు సరఫరా కావడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ఇదే దుస్థితి నెలకొన్నది. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ (ఐసీడీఎస్) కోసం సమృద్ధిగా నిధులున్నా పాల కొరత పీడిస్తుండడంపై పలు అనుమానాలు కలుగుతున్నాయి.

బీఆర్ఎస్ హయాంలో సాఫీగా సరఫరా

అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులకు రోజూ 200 ఎంఎల్ పాలను అందిస్తారు. ఇందుకోసం అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రతి రెండు నెలలకోసారి పాలు సరఫరా చేస్తారు. లీటర్ పరిమాణంలో ఉండే టెట్రా ప్యాక్ విధానంలో పాలను అందజేస్తారు. కేంద్రాల్లో పాల ప్యాకెట్లు ఒడవక ముందే ఆయా కేంద్రాలకు మళ్లీ పాలు సరఫరా అవుతాయి. ఈ ప్రక్రియ బీఆర్ఎస్ హయాంలో సాఫీగా సాగింది. కాంగ్రెస్ వచ్చిన వెంటనే అంగన్‌వాడీ కేంద్రాలకు కష్టాలు మొదలయ్యాయి. ఇండెంట్ పెట్టి నెల రోజులు గడిచి, మళ్లీ ఇండెంట్ పెట్టే వరకు పాలను సరఫరా చేయడం లేదని అంగన్‌వాడీ టీచర్లు వాపోతున్నారు. ఒక్కోసారి నెల రోజులు కూడా పాలు అందివ్వలేని పరిస్థితి నెలకొంటున్నదని చెప్తున్నారు. ఈ ఏడాది సగటున 30 శాతానికి పైగా పాల కొరత ఏర్పడినట్టు గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రస్తుత డిసెంబర్‌లో మొత్తం 27.47 లక్షల లీటర్ల పాల సరఫరా చేయాల్సి ఉన్నదని, ఇప్పటి వరకు కేవలం 4.16 లక్షల లీటర్లు మాత్రమే సరఫరా చేశారని లెక్కలు చెప్తున్నాయి. డిమాండ్‌లో కేవలం 15 శాతమే సరఫరా చేయడం సర్కారు తీరుకు అద్దం పడుతున్నది.

నెలలు గడిచినా కాని సరఫరా

వాస్తవానికి అంగన్‌వాడీ కేంద్రాలు ఇండెంట్ సమర్పించిన 15– 20 రోజుల్లోనే పాలు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఒక్క సంగారెడ్డి జిల్లా పరిధిలోనే దాదాపు 100 కేంద్రాల్లో 15 రోజుల నుంచి బాలింతలు, గర్భిణులకు పాలు అందించడం లేదని తెలిసింది. పాల సరఫరాపై మంత్రి సీతక్క పేరుకే సమీక్షలు చేస్తున్నారు తప్ప ఆచరణలో అడుగు ముందుకు పడింది లేదని అంగన్‌వాడీ టీచర్లే విమర్శిస్తున్నారు.

2024 డిమాండ్, సరఫరా..

నెల	ఇండెంట్ (లీటర్లు)	సరఫరా	శాతం
ఏప్రిల్	37.18 లక్షలు	29.73 లక్షలు	80%
జూన్	30.36 లక్షలు	29.91 లక్షలు	98.5%
ఆగస్టు	24.51 లక్షలు	5.19 లక్షలు	21.2%
అక్టోబర్	29.03 లక్షలు	28.56 లక్షలు	98.37%
డిసెంబర్	27.47 లక్షలు	4.16 లక్షలు	15.14%

(నోట్ : 12 నెలల్లో డిమాండ్, సప్లయ్ మధ్య సగటు కొరత 30 శాతం కంటే అధికంగా ఉన్నది)

2023లో డిమాండ్, సరఫరా..

నెల	ఇండెంట్ (లీటర్లు)	సరఫరా	శాతం
మే	36.57 లక్షలు	36.25 లక్షలు	99.11%
ఆగస్టు	30.30 లక్షలు	29.80 లక్షలు	98.35 %
అక్టోబర్	30.58 లక్షలు	26.49 లక్షలు	86.64 %
డిసెంబర్	20.76 లక్షలు	20.47 లక్షలు	98.63 %

సరఫరాలో లోపాలు నిజమే

అంగన్‌వాడీ కేంద్రాలకు పాల సరఫరా విషయంలో లోపాలు వాస్తవమే. ఈ విషయంపై ఇప్పటికే మంత్రి సీతక్క కూడా అధికారులతో సమీక్ష నిర్వహించారు. సకాలంలో పాల సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో నెల రోజుల గడువు విధించాం. ఆ తర్వాత కూడా సకాలంలో పాలు సరఫరా చేయకుంటే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

- ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డైరెక్టర్ కాంతి వెస్లీ

ఈనెల 20న బ్రహ్మాండమైన విడుదల

శాంతి 70 ఎంఎం ఏ/సి- నారాయణగూడ

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | లక్ష్మీకళ - మూసాపేట్ | ఇంద్రనాగేంద్ర- కర్మన్‌ఘాట్

PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR పివిఆర్ - మూసారంబాగ్ | PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | PVR గలేరియా - పంజాగుట్ట | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | PVR ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | INOX పద్మనెక్సస్ మాల్ - కవాడిగూడ | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | INOX డి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | Cinépolis లులూ మాల్ - కూకట్‌పల్లి | Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | Cinépolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ | Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | Cinépolis సుధ ఎ/సి - శాలిబండ | Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | మీరజ్ సినిమాస్ - చందానగర్ | AMR ఎఎంఆర్ - మౌలాలి | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ | MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ | MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి | లక్ష్మీకళ - మూసాపేట్ | ఎఎఎ - అమీర్‌పేట్ | ఎఎంబి - గచ్చిబౌలి | జిపిఆర్ - కూకట్‌పల్లి | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | మీరజ్ సినిమాస్ - వీడీపీఎల్ | మీరజ్ సినిమాస్ - చందానగర్ | మీరజ్ సినిమాస్ - రాధిక | మీరజ్ సినిమాస్ - రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | లక్ష్మీధరసినిమా - మియాపూర్ | టివీ వ్యాలీ - ఉప్పల్ | టివోలి - సికింద్రాబాద్ | ASIAN విజయలక్ష్మి - ఎల్‌బినగర్ | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | ఎఎంఆర్- మౌలాలి | సినీమార్ - ఆర్.సి.పురం | ఎఎంబి ఎ/సి - కాప్రా | ఎఎంఆర్ - నారపల్లి | సినీప్లానెట్ - కొంపల్లి | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ | ఎంక్యూబ్ - అత్తాపూర్ | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | ఎఎంఆర్- మౌలాలి | ఎఎంబి ఎ/సి - కాప్రా | ఎఎంఆర్ - నారపల్లి | ఎఎంఆర్ - నారపల్లి | ఎఎంఆర్ - నారపల్లి